



9వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ రాయిడి కీర్తీ దుష్యంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, 13వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్, బీఆర్ఎస్ శ్రేణులు, నర్సంపేటరూరల్: చంద్రయ్యపల్లిలో మాట్లాడుతున్న సత్యనారాయణ

# బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

**పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్**

**పెద్ది గెలుపు కోరుతూ పట్టణంలో విస్తృత ప్రచారం**

**ఊరూరా పార్టీ శ్రేణుల సమావేశాలు**



ఖానాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, అక్టోబర్ 29: పేదలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ సర్కారును మరోసారి ఆశీర్వదించాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, తొమ్మిదో వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తీ దుష్యంత్‌రెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ రుద్ర మల్లీశ్వరీ ఓంప్రకాశ్ ప్రజలు కోరారు. నర్సంపేటలోని 9, 13వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ అభివృద్ధికి పెద్ది అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్య, వైద్యంతోపాటు పాకాల, రంగాయ చెరువులను రూ. 550 కోట్లతో అభివృద్ధి చేసి గోదావరి జలాలను తీసుకొచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో వాసం కరుణ, కడారి సత్యనారాయణ, మేడిద శ్రీనివాస్, ఆబోతు రాజు, విజయ, విజయలక్ష్మి, మర్రి రాధిక పాల్గొన్నారు.

### పెద్ది గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నర్సంపేటరూరల్: ఎమ్మెల్యే పెద్ది గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని చంద్రయ్యపల్లి, భాంజీపేట, రాజేశ్వర్‌రావుపల్లిలో బీఆర్ఎస్ గ్రామ కమిటీల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సమావేశాల్లో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మచ్చిక నర్సయ్యగౌడ్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, క్లస్టర్ ఇన్‌చార్జీలు మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, కొడారి రవన్న, కడారి కుమారస్వామి, తాళ్లపెల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, కందుల రాజిరెడ్డి పాల్గొన్నారు.

### ఖానాపురంలో ఇంటింటా ప్రచారం

ఖానాపురం: నర్సంపేట నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు కోరారు. పెద్ది గెలుపు కోసం మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. మరోసారి పెద్దిని గెలిపిస్తే పాకాల పంట కాల్వల మరమ్మతులు పూర్తి చేస్తారన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో మిగిలిన, కొనసాగుతున్న అభివృద్ధి పనులు పూర్తవుతాయన్నారు. కార్యక్రమంలో వేజళ్ల కిషన్‌రావు, వేణుకృష్ణ, నాగార్జునరెడ్డి, పోశెట్టి, దాసరి రమేశ్, శైలజ, సునీత, అశోక్, పూర్ణచందర్, రాజశేఖర్‌రెడ్డి, బ్రహ్మం, రవి, రాజు, కిరణ్ పాల్గొన్నారు.

### సంక్షేమ ప్రభుత్వాన్నే గెలిపించాలి

దుగ్గొండి: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ సర్కారును మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ నర్సంపేట డివిజన్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ కోరారు. మైసంపల్లి, రేబల్లె, జాఫర్‌పల్లి, కేశవాపురంలో యూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట డివిజన్‌ను ప్రగతి పథంలోకి తీసుకెళ్లిన పెద్ది గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. సమావేశాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు గంగారపు వనమాల, రేవూరి నారాయణరెడ్డి, రేవూరి సురేందర్‌రెడ్డి, అంబరగొండ సుమలతా నరేందర్‌రావు, సీనియర్ నాయకులు మేరుగు రాంబాబు, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, గోవిందు మురహరి, చెన్న బస్వయ్య పాల్గొన్నారు.

### పెద్దికి టీ ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

బీఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి టీ ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు జిల్లా నాయకుడు మైసి శోభన్ స్పష్టం చేశారు. మైసంపల్లిలో బీఆర్ఎస్ ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోర్కటి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో దళిత నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైసి శోభన్ హాజరై తమ మద్దతు ప్రకటించారు. కారుగుర్తుకు ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల ప్రచార కార్యదర్శి మంద అనిల్, సర్పంచ్ పాశం పోశాలు, మాజీ సర్పంచ్ నల్లబెల్లి శోభన్, మాల, మాదిగ కుల పెద్దలు, టీ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పని చేయాలి

నెక్కొండ: బీఆర్ఎస్ తరపున పోలింగ్ మేనేజ్‌మెంట్ కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ల ఇన్‌చార్జీలు ఎన్నికలు పూర్తయ్యే వరకూ సైనికుల్లా పని చేయాలని నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని, ప్రతి ఓటరుకూ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలని కోరారు. బీఆర్ఎస్‌కు పట్టం కడితే కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి పెద్దిని గెలిపించాల్సిన ఆవశ్యతకపై చర్చ పెట్టాలన్నారు.

### ప్రతి ఇంటికి అందిన సంక్షేమ ఫలాలు

చెన్నారావుపేట: స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందించిందని బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి, రైతుబంధు సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయుడి రవీందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, జడ్పీటీసీ పత్తినాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, పార్టీ యూత్ విభాగం మండల కన్వీనర్ కృష్ణచైతన్య, ఎంపీటీసీ ధరావత్ శ్రీను, క్లస్టర్ బాధ్యులు బద్దూనాయక్, కేతిడి వీరారెడ్డి, సర్పంచ్ సమ్మునాయక్, మండల కో ఆప్షన్ సభ్యుడు గఫార్ పాల్గొన్నారు.



దుగ్గొండి: దేశాయిపల్లిలో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న టీ ఎమ్మార్పీఎస్, ఎస్సీసెల్ నాయకులు



చెన్నారావుపేట: సమావేశంలో మాట్లాడుతున్న రాయుడి రవీందర్‌రెడ్డి

# రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్‌కే సాధ్యం

- **పార్టీ అధికారంలోకి వస్తే మరింత సంక్షేమం**
- **సీఎం కేసీఆర్ పథకాలకు ఆకర్షితులవుతున్న ఇతర పార్టీల నేతలు**
- **నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**


నర్సంపేటరూరల్, అక్టోబర్ 29: రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్‌కే సాధ్యమని, తమ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే తెలంగాణ అభివృద్ధిలో మరింత ముందుకెళ్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పది కుటుంబాలు పెద్ది సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కావాటి మహేందర్, మిడిమాలపు సురేందర్, పొన్నం రాకేశ్, తుత్తూరి కృష్ణ, కొక్కు సతీశ్, మచ్చిక జయశంకర్, శంకినేని బాబు, రుద్రారపు ఐలయ్య, కందుకూరి శ్రీనివాస్‌తోపాటు మరికొంత మందికి పెద్ది గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సర్కారు రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, క్లస్టర్ ఇన్‌చార్జీలు మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, యువ నాయకులు పిన్నింటి దేవేందర్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్, రాజు, ఐలయ్య, రమేశ్ పాల్గొన్నారు.

### తండాలను జీపీలు చేసింది బీఆర్ఎస్సే..

చెన్నారావుపేట: రాష్ట్రంలో తండాలను గ్రామ పంచాయతీలు చేసింది బీఆర్ఎస్ సర్కారేనని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గొల్లభామతండా, తోపనగడ్డతండాకు చెందిన 30 కాంగ్రెస్ కుటుంబాలు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. నియోజకవర్గంలో సంక్షేమంతోపాటు సామాజిక వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తిరుగులేని ఆధిక్యం అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

### పథకాలకు ఆకర్షితులై వలసల వెల్లువ

దుగ్గొండి: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసల వెల్లువ కొనసాగుతున్నదని ఎమ్మెల్యే పెద్ది అన్నారు. గొల్లపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ, కాంగ్రెస్ సొంత పార్టీ నేతలకు కండువాలు కప్పి భారీగా చేరుతున్నారనే ప్రచారం చేసుకుంటున్నారని పెద్ది ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అందజేస్తున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అర్హులందరికీ అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో అవంచ రాజయ్య, పుట్ట కార్తీక్, బోట లక్ష్మణ్, ముప్పారపు శ్రీకాంత్‌తోపాటు మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ దుగ్గొండి మండలాధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్ నీలం పైడయ్య, ముప్పారపు ఎర్రయ్య, లాండె రమేశ్, నాయకులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట: బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి